REGD N No. 45
M 3813

విడిప్రతి ౦-౧

గోలకొండ పత్రిక.

1028/6

ప్రతి సోమ, గురు వారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక.

సంపుటము ౧౯ ● హైదరాబాదు దక్కన్ ఖా. శ. ౧౩౫౩ తారణ సం. మాఘ బ. ౭ (౭-౨-౧౯౪౪ వ.) సోమవారము ● సంచిక ౭

రెడ్డిహాస్టల్ రజతోత్సవము ★

(శ్రీ) బి. రామచంద్రారెడ్డిగారి అధ్యక్షత

౨౦౦౦ మంది మహాసభకు వచ్చిరి

అపూర్వ శోభతో, వైభవముతో జరిగెను.

(మా ప్రత్యేక విలేఖరుడు)

౧ వ తేదీ సాయంకాలము ౧౧ గంటలవరకు హైదరాబాదు నగరములోని రెడ్డిహాస్టలులో సున్నము వేసినదితప్ప మరేమియు కనబడలేదు. సాయంకాలము ౬ గంటలకు సభకువెళ్లేవరకు దిగ్భ్రమ కలిగినది. హాస్టలుకే వచ్చినామా లేక పొరపాటున ఏ మహారాజా పెండ్లికైనా వచ్చినామా అనిపించినది. తటాలున క్రొత్తవైభవము చేకూరినది. రెడ్డిహాస్టలు మైదానమంతయు షామియానాలతో నిండినది. ౧౦౦౦ మందికి కుర్చీలువేసినారు, మరివేయిమందికి జంబుఖానాలు పరచినారు. స్త్రీలకు ప్రత్యేకస్థలము ఏర్పాటుచేసినారు. స్త్రీలభాగమంతయు స్త్రీలతో కిటకిటలాడినది. సభారంగమంతయు సభ్యులతో ప్రేక్షకులతో నిండినది. అలంకారాలు శోభనముగా నిండినవి. నిండుగా అరటిచెట్లతోను చెంగావి పట్టలతోను మామిడి తోరణాలతోను రంగు రంగుల బట్టలతోను అలంకరించినారు. గేటు వైభవోపేతముగా నుండినది. మంచి చిత్తరువులతోనిండి ఒల్లని విద్యుద్దీపములు కూడా లోనికాకర్షించినది. మైదానమంతయు కళకళలాడిపోయినది. ఈనాడు జిల్లాల నుండి గూడ ప్రాతవిద్యార్థులు, అభిమానులు మిక్కిలి ఉత్సాహముతో వచ్చినారు. అదృష్టవంతులనియే చెప్పవలెను. ఈవైభవము మరల వారి జీవితములో అబ్బదు. ముఖ్యముగా తమమాతృసంస్థ యొక్క ఈ కల్యాణోత్సవమును చూడనోచుకొనని పాతవిద్యార్థులకంటె దురదృష్టవంతులీ సమయములో ఇంకొకరుండరు.

సభాధ్యక్షులు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి బి. ఏ., బి. ఇ. గారు, వీరు శ్రీ రాజాబహద్దరు వెంకట రామారెడ్డిగారి వెంట కారులో గం. ౬-౧౦ నిమిషాలుండగా దయచేసిరి. రెడ్డి హాస్టల్ స్కౌట్లు శ్రీ సభాధ్యక్షులకు (గార్డు ఆఫ్ ఆనర్) గౌరవ సమ్మానము లర్పించిరి. సరిగా ౬ గంటలు కాగానే ఆహ్వాన సంఘాధ్యక్షులగు శ్రీమంతు రాజాసోమేశ్వరరావు బహద్దరుగారు (దోమకొండ ప్రభువులు) సభావేదికనెక్కి నాటికార్యక్రమము నారంభించిరి.

రెడ్డి బాలికల హాస్టలు బాలికలు శ్రావ్యముగా ప్రార్థన చేసిరి. ఆ ప్రార్థనతో సభ ప్రారంభమయ్యెను. తర్వాత శ్రీ గార్లపాటి రాఘవరెడ్డిగారు వ్రాసిన స్వాగత పద్యములు చదువబడెను. రాఘవరెడ్డిగారు రావలసినవారై యుండియు రాజాలక పోయిరి. అందుచేత మరొకరాపద్యము చదివిరి. తర్వాత ఇంగ్లీషులో పద్యాలు రాజరెడ్డి అను వ్యక్తులు చదివిరి. లాల్‌రెడ్డి అను విద్యార్థి ఉర్దూలో స్వాగత పద్యాలు వ్రాసియుండిరి. తర్వాత వాటిని వారు తర్వాత చదివిరి. తర్వాత కొడంగల్ వాసులగు శ్రీ చెన్నారెడ్డిగారు తాము రచించిన పద్యాలు శ్రావ్యముగా చదివిరి.

ఆహ్వాన సంఘాధ్యక్షులు తమ స్వాగతోపన్యాసమును చదివిరి. అందలి ముఖ్యభాగములివి.

హైదరాబాదు రెడ్డి హాస్టలునకు ౨౫ సంవత్సరములు నిండినందున రజతోత్సవమును చేయుటకు నిశ్చయించి మిమ్మందరిని ఆహ్వానించితిమి. ఈ రజతోత్సవమును రెండేండ్ల క్రిందటనే చేయవలసి యుండెను. కాని ఈ కార్యమునకు తల పెట్టినప్పుడే దేశమందు కరువు పరిస్థితి యేర్పడెను. అందుచేత ఆగవలసి వచ్చెను. ఈ యుత్సవము చేయుటకు ముందు ౫౦౦౦౦ రూపాయీలను సమకూర్చవలెనని నిశ్చయింపబడెను. కాని ౩౦౦౦౦ రూపాయీలవరకే సమకూర్చబడెను. అయితే మిగత మొత్తము సమకూర్చుటలో ఆహ్వాన సంఘమువారి లోపమేకాని ఇచ్చు దాతల లోపము కానరాలేదు. అయినను రెడ్డి మహాశయులు ఈ యుత్సవానంతరమున్నూ ఈ లోటును పూరింపవలసిన వారై యున్నారు. ఈ హాస్టలు వృద్ధికరముగా సాగవలెననిన నీరు నాదాయము కలిగించు సహాయము చేయవలెనని వనస్థానము ఒక లక్ష రూపాయలైన మూలనిధిగా ఏర్పడి యుండవలెను. మేము ౩౦ వేలు సమకూర్చువరకు, అగుట పరిపాటి కాదనియు, దినదినము నేటికాలపరిస్థితులు విషమించు చున్న వనియు, అందుచేత ఈ శుభకార్యమును తొందరగా జేయుటయే భావ్యమనియు ఆహ్వాన సంఘమువారు నిశ్చయించిరి తదను సారముగా తమ కందరికిని శ్రమ ఇయ్యవలసినది.

హైదరాబాదు రాష్ట్రములోని రెడ్డి సంఘమువారు విశేషముగా వ్యవసాయముపై జీవనాధారము గలవారు విద్యలో ఈ సంఘమువారు చాలా వెనుకబడి యున్నారు. ఈ హాస్టలే లేకుండిన మూడువేల మంది బీద విద్యార్థులు చదువుటకు వీలులేనివారై వృత్తికి రాకుండెడివారు. ఈ హాస్టలు మూలాన కొంతవరకు విద్యావ్యాప్తి జరుగుతూ వచ్చినది. కాని ఇదిచాలా అల్పమని ఒప్పుకొను చున్నాము. ఇంకను ఎక్కువ కృషిచేయుట సంఘ సభ్యుల విధియై యున్నది.

ఈ హాస్టలు ఇంత వృద్ధికి వచ్చినదంటే దానికి ముఖ్య కారకులు శ్రీరాజా వెంకట రామారెడ్డి బహద్దరు ఓ. బి. ఇ. గారని చెప్పవలెను. వారు వృద్ధులైనను శ్రద్ధతో ఏమాత్రమున్నూ తక్కువ చేసిన వారు కారు.

ప్రతి చిన్న విషయమును కూడా ప్రతి దినం విచారించు కొనుచు ఇంతటి వృద్ధికి ఈ హాస్టలును తేగలిగినారు. రెడ్డి సంఘమువారు వీరికి నిరంతర కృతజ్ఞతాబద్ధులై యుండగలరు.

ఈ రేషన్ కాలములో మా ఏర్పాట్లలో తప్పకుండా లోపాలుండగలవు. వాటిని తాము లెక్క పెట్టరాదని మనవి. తాము ఇబ్బంది కాలములో కష్ట ప్రయాణములకు ఓర్చి వచ్చినందులకు ధన్యవాదము లర్పించు చున్నాము. తమ కందరికిన్నీ సుస్వాగతము ఇచ్చుచున్నాము."

తర్వాత అధ్యక్షుల ప్రతిపాదనను శ్రీ పింగిళి వేంకటరామారెడ్డి దేశముఖుగారు కావించిరి. అధ్యక్షులగు బి. రామచంద్రారెడ్డిగారు ౧౮౯౪లో జన్మించినారు. వారు ౧౯౧౬లో మద్రాసు కళాశాలనుండి బి. ఏ. ప్యాసైనారు. వారు మద్రాసు శాసన సభలో సభ్యులైరి. అదే సమయములో వారు మద్రాసు శాసన సభకు అధ్యక్షులుగా ౪ ఏండ్లు నియుక్తులై పనిచేసి యుండిరి. వారు జిల్లాబోర్డు అధ్యక్షులుగా బహుకాలము పనిచేసినారు. అనంతపురమగు కమిటీలలో పనిచేసినారు, కొన్ని ప్రాజెక్టుల కమిటీల సభ్యులు వీరికి సి. బి. ఇ. బిరుదమును బ్రిటిషు ప్రభుత్వమిచ్చినారు. వీరు గొప్ప భూస్వాములు. జమీందారీ గ్రామాల అధిపతులు. వీరు స్వాతంత్ర్యేయులు. అనేక సాహిత్యనాటక పరిషత్తుల అధ్యక్షులు. వీరిని ఈనాటి మహోత్సవముల కధ్యక్షులనుగా ఎన్నుకొను చున్నాము. అని దేశముఖుగారు చెప్పిరి. తర్వాత శ్రీ ఎ. బి. నర్సారెడ్డిగారు ప్రతిపాదనమును బలపరచిరి.

శ్రీ బి. రామచంద్రారెడ్డిగారు అధ్యక్ష పీఠమునలంకరించి యీక్రింది విధముగా నుపన్యసించిరి.

శ్రీ. బెజవాడ రామచంద్రారెడ్డిగారి అధ్యక్షోపన్యాసము

"ఈ దినము నాజీవితములో ప్రశంసనీయమైనదిగా మనిభావించుచున్నాను. నిజాంరాష్ట్రములో రెడ్డిమహాశయులు విద్యావంతులును ప్రభువులును అనేకులుండి నను, నేను వారి పరిచయము ఇంతవరకు చేసికొనక చాల పొరపడితినని తలచుచున్నాను. ఈ నగరము మార్గమున దూర ప్రదేశములకు ప్రయాణముచేయు చుపోయిన సందర్భములలో ఇచ్చటి వారితో పరిచయం సంపాదించవలయునని తలచి ఉవ్విళ్లూరుచు యుంటిని. సుమారు పది సంవత్సరములక్రింద శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషానిలయమువారు తమ సంస్థయొక్క వార్షికోత్సవమునకు అధ్యక్షతవహించుటకై నన్నాహ్వానించియుంచిరి. అప్పటిసందర్భము దురదృష్టముగాను, అనుకూలముగాను ఉండిన కారణమున నేనట్టి అవకాశమువలని లాభమును పొందజాలకపోయితిని. ఈ సారి రజతోత్సవమునకు తమ్ములు నన్ను కోరినప్పుడు వారంతకు పూర్వమే యుండిన ఉత్సాహమును ఆనందమును ఇనుమడించినది. ఇందుముఖ్యముగా మా గౌరవమ్మునకు శ్రీ వీరభద్రుడుగారు ఉత్తరప్రత్యుత్తరముల మూలమున పరచితమైన శ్రీ సురవరము ప్రతాపరెడ్డిగారును పిలిచినప్పుడు రాసాహిసించితిని. ఇందునకు ప్రధాన కారణము ఉత్సాహమే.

హైదరాబాదుకు వచ్చుటకు నాకిదియే మొట్టమొదటి సారి. సుందరమైన ఈ పట్టణమున, మహో ఘనత వహించిన నిజాం ప్రభువుగారి ఆదరణక్రింద ఉన్నత దశకు వచ్చిన మనరెడ్డి ప్రభువుల మాచుటకిది మంచితరుణమని ఉవ్విళ్లూరుచుంటిని, నిజాం ప్రభువుగారి ఉదారాశయములను పరిపాలనాసౌష్ఠవములను ఇంతకుముందు వినుచుంటిని, ఇప్పుడు స్వయముగా చూచుఅవకాశము లభించినది. శ్రీ వారికి ఆయురారోగ్యైశ్వర్యములు కలిగి, వారి ప్రతిష్ఠహెచ్చి, వారి పాలనము ఇతరులకు ఆదర్శముగా నుండునట్లు ప్రసాదింప దైవమును ప్రార్థించుచున్నాను.

నేటి ఈ వైభవ ప్రదమగు రజతోత్సవమునకు మూలకారణమగు సంస్థ, వనపర్తిసంస్థానప్రభువులు ప్రాసాదమున జరిగిన యొక కళ్యాణ మహోత్సవము సందర్భమున ఉద్యమింపబడినదని తెలిసికొంటిని. ఆనాడు మొదలైన ఈ ప్రయత్నము నేటికి విశ్వ కళ్యాణ వైభవములకు కేంద్రమై రెడ్డియువకులకు కాక తదితర వలస్థులకును ఆశ్రయమై ఉపయోగకరమై విలసిల్లుచున్నందుకు నేను దీని స్థాపకులగు రెడ్డి మహాశయులను మనః పూర్వకముగా నభినందించుచున్నాను.

రెడ్డికులమున అనేక శాఖలు కలవని మనకు తెలియును రెడ్లకును పల్లవులకు గల వివిధశాఖలుఏవరును లెక్కించజాలరని మనలో లోకోక్తి యున్నది. కాకతీయుల పతనమైపోయిన తరువాత రెడ్లు రాజ్యమును స్థాపించుకొని విశాల పరచుకొనిరి. రాజ్య విస్తీర్ణమును గురించి అభిప్రాయ భేదములు చరిత్ర కారులలోనుండి యుండవచ్చును. రెడ్ల ప్రాబల్య సామర్థ్యములు దక్షిణదేశము నందంతటను ప్రసిద్ధి వహించినవనుట నిస్సంశయము. [illegible] వారి యశశ్చంద్రికలు వ్యాప్తమైనవి. [illegible] నెల్లూరు వరకు వీరి రాజ్యస్థాపనను చరిత్రములు చున్నవి రెడ్లు యెచ్చటనున్నను వారు తెలుగు భాషయే మాట్లాడు చున్నారు. అయినను వారి భాషలో ఆయా ప్రాంతమందలి వాడుకలు కొంత పాటించేయుచుండవచ్చును. అది సహజమే. తమిళదేశములోని రామనాథపురం జిల్లా ప్రాంతమునందున్న రెడ్లు మన ప్రాంతమువారితో తెలుగు మాట్లాడుటకే ఇష్టపడెదరు. వారికెలవర భాషలో సంభాషించెదరు. బళ్లారి ప్రాంతమునందు నివసించు రెడ్లనుమహారాష్ట్రకన్నడము [illegible] యున్నవి. తమ మాతృభాషను మరచి పోవుచున్నామనుకొనుచు కొంత మిశ్రితమై నమాటికి తెలుగు భాషయుండే విశ్వాసమును తరి మానమును నెలకొని యున్నది. వారు తెలుగు తనమును పోగొట్టుకొనుటలేదు వారును తమ తెలుగుతనము చూపించుచున్నారు. ఇది మనమెంతయు గమనించవలయును. రాజ్యసంపాదన విషయములోనే నేడి కాలమున రెడ్లు సారవంతమైన భూముల లో వ్యవసాయముచేయుచు ప్రజలు ఉన్నతులై ఉన్నారు వృద్ధియందు నిమగ్నులైయున్నారు.

ఆంధ్ర విశ్వ విద్యాలయమువారు రెడ్ల చరిత్రను వ్రాయించుటకు ప్రయత్నించుచున్నారు. ఈకార్యము శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారి వశమందున్నది. [illegible] ఈ పుస్తకము వెలువడగలదు. ఈ పుస్తకమున నొక భాగమున రెడ్ల చరిత్రయుండును. రెండవభాగము మన మాతృభాషయగు తెలుగునకు వారు చేసిన సేవా వివరములు వర్ణించబడును. రెడ్లు మన సారస్వతమునకుచేసిన పోషణకు సేవ వివరములు చాల గలవు. వానినిప్పుడు ఎక్కువగా వర్ణించిన స్వ ప్రశంసోత్కర్షయని భావింపబడునేమో యని తలంచుచున్నాను.

[illegible] దక్షిణదేశమున రెడ్డియువకుల ప్రశస్తి వహించినవారై నాపోహూర్చుకొనుటకు అన్యులు చెప్పుచున్నారు. ఆర్థికముగను హిందూ దేవాలయ విషయికి సంబంధపడి యుండగా ౧౯౨౧లో శ్రీ పెర్యమంచి రామలింగారెడ్డిగారు రెడ్లలో సంఘ భావము కలిగించవలయునని మద్రాసురాష్ట్రమునందు అనేక రాష్ట్ర మహాసభలు జరిపి మంచి ప్రచారము చేసినారు. బీద విద్యార్థుల చదువుకొనవలయునను కోరికగల వారియందు ప్రోత్సాహము లేక నిరాశ చెందుటను గమనించి ఈ కార్యమున మన వారిని ప్రోత్సాహపరచుటకై ౧౦, ౧౨ లక్షల రూపాయల నిధిని ప్రోగు చేయ దలచుకొంటిమి. అట్లు దానిలో వర్తమానములను చేర్చి ప్రయత్నించినను. [illegible] జరిగినది. కాని అది కార్యరూపమున తేజరిల్లలేదు. శ్రీ రామలింగారెడ్డిగారుకోరిన పట్టుదలతో లేనందున పాయిలు మాత్రము ప్రోగైనవి. వానితో నిధిని స్థాపించిరి. ఈధనముతో ప్రతిసంవత్సరము ౩౦, ౪౦ బీదవిద్యార్థులకు విద్యార్థివేతనములు ఇచ్చుచున్నారు. అంతకుమించి చేయవీలుకలుగలేదు మంసోదరులలో పలువాపుల ఉత్సాహము కల్పించుటయేకాక విద్యాదానమునకు సౌకర్యములను సమకూర్చు ప్రయత్నము జరిగినది. కడలూరు, నెల్లూరులలో కొంతవీటి హాస్టలు చేర్పడియుండెను. కాని అవి తరువాత ఆగిపోయినవి. ఇట్టిస్థితిలో నిజాంరాష్ట్రవాసులగు మీరు అందరు గట్టి సంఘీభావముతో ఈసంస్థను స్థాపించి దానికి దినదినాభివృద్ధి కలిగించి ఎన్నదగ్గస్థితికి తేగలిగినారు. ఇట్టి సంస్థనుచూచి ప్రతిష్ఠించియాలోని మేము సిగ్గుపడవలసినవారమైనాము. మాకు అక్కడ ద్రవ్యములేకకాదు, ఉత్సాహములేకకాదు, కాని మీఅంత స్థిరత్వము, పట్టుదల మాకులేనందున అట్లు జరిగినది. ఈ సంస్థను నిర్మించి దీని అభివృద్ధికి అవిశ్రాంతముగా పాటుపడుచున్న మీకందరకు నానమస్కారములు. శ్రీరాజా బహద్దూరు వేంకటరామారెడ్డిగారు ఈవార్ధక్య దశలోగూడ చూపుచున్న కార్యశూరత, పట్టుదలను చూచినప్పుడు యువకులు సిగ్గుపడవలయును. వారికి పరమేశ్వరుడు ఆయురారోగ్యములు ప్రసాదించి యిట్టి విద్యాసంస్థలను నిర్వహించుచుండునట్లు చేయుగాకయని దైవమును ప్రార్థించుచున్నాను.

నేను శ్రీరాజా బహద్దరుగారి అతిథినిగా నుండుట నాకుచాల సంతోషప్రదమును ఉత్సాహదాయకమును అయినది. నేను దేశద్రిమ్మరినైనను దేహారోగ్యమును జాగ్రత్తగా కాపాడుకొనుచుందును. అయినను శ్రీరాజాగారి యాతిథ్యమున అతిభోజనము వ్యాధికి లోబడకుండ తప్పించుకొన యత్నించుచుందును. ఎంతోకాలమున కొకసారివచ్చి వారినిదర్శించినప్పుడే వారి యుదారభావములు కార్యాసక్తి ఇంత సంతోషమును గొల్పుచున్నవి. నాకెప్పుడును వారిని చూచుచున్న మీరెంతటి ధన్యులో నేను మననిచేయజాలను.

మనరెడ్లు సూర్యవంశమువారా? చంద్రవంశము వారా? యను ప్రశ్నలు చాలాకాలమునుండి వెలువడుచున్నవి. ఏదియెట్లున్నను మనరెడ్లు పరిపాలనా దీక్షలోను సూర్యవంశజులనియు, ఉదారాశయము చేత చంద్రవంశజులనియు మనను అనుకొన వచ్చును. కృషివలన్ కృషికుల పొందుటలో బ్రాహ్మణులకును, పరిపాలనా సామర్థ్యములో క్షత్రియులకును, కృషియందు వైశ్యులకును సాటియై ఏమాత్రము తీసిపోలేదు. జనసామాన్యమునకు నిష్కల్మషమైన సేవచేసి తమ ఆశ్వరణను నిలబెట్టుకొనిన రెడ్డిసంఘము వేదకాలమునుండి నావలకాలమునందు కలదేమో.

మనసంఘము అభివృద్ధికి వచ్చుటకు పత్రికలు చాల అవసరమైయున్నవి. పత్రికలు మనవారు స్థాపించలేదనికాదు. తూర్పు గోదావరి జిల్లాలో "రెడ్డిరాణి" పశ్చిమ గోదావరిజిల్లాలో "స్వర్ణవిభావిగా "రెడ్డి" యను పత్రికయును కలవు. అనంతపురమందు [illegible] "రెడ్డిరాణి" అను పత్రికయొకటి యున్నది. దానిసంగతి కొంతవరకు సూచన యున్నది. ఆక్కడివారికి తెలుగు ప్రాతపూతలను వసుక కథలలోని వ్యాసములు అనవలసి వచ్చుచున్నది. భాషమాత్రము తెలుగు. ఆయా పత్రికలను చదివినట్లు తెలియుచున్నది. నేటికాలమున కాగితపు కరువు విశేషమైనది. గ్రంథ ప్రచురణలో గూడ నిర్బంధములు ఏర్పడినవి. దీనివలన మనము ఎక్కువగా ప్రచురించలేకపోవుచున్నాము.

ఈనాడు ఇంత ఉత్సాహముతో సమావేశమైన మీరందరును [illegible] పూర్తిగా రెడ్ల సంస్థలను పోషించుటకు ప్రయత్నము చేయుచు సమకూర్చుటలో నేటికాలమున కలిగిన అవకాశములను పోగొట్టుకొనక బాగుగా నుపయోగించుకొందురని నమ్ముచున్నాను. ఈవిషయమున కార్యోత్సాహము గలవారు నాయకత్వమునకు అర్హులైయున్న రెడ్డిప్రభువులున్నారు. ఇట్టి ఘనకార్యముల నిర్వహించినచో సంఘము వారికి సర్వదా కృతజ్ఞత కలదై యుండగలదని మనవిచేయుచు విరమించుచున్నాను.

అధ్యక్షుల ఉపన్యాసానంతరము శ్రీ రాజా బహద్దరు వెంకట రామారెడ్డిగారు ఉర్దూలో హాస్టలు పరిశ్రమ చరిత్రను సంగ్రహముగా నుపన్యసించిరి. తర్వాత కార్యదర్శిగారగు శ్రీ ఆర్. దామోదర రెడ్డిగారు ఊళ్లోలేనందున వారి పక్షమున రెడ్డిహాస్టలు నివేదికను కార్యదర్శి చదివి వినిపించిరి. తర్వాత హాస్టలులో పూర్వము చదువుకొని ఇప్పుడు ఉన్నత పదవులలో నున్నవారు తమ అనుభవములను చెప్పి విద్యార్థులకు ఉపదేశము చేసిరి. తర్వాత హాస్టలు విద్యార్థుల పక్షమున శ్రీ ఎ.బి. నరసారెడ్డిగారు ప్రసంగించిరి. విద్యార్థినులను నరసారెడ్డిగారు మరొక విద్యార్థియు నుపన్యసించిరి. శ్రీయుత కే. వి. నరసింహారెడ్డిగారు మహాసభకు పంపిన సందేశములను చదివి వినిపించిరి.

ఈ క్రిందివారు సందేశము లంపిరి

కృషి పత్రికాధిపతులగు శ్రీ కే. వేమనరెడ్డిగారు, బెజవాడ. శ్రీ నారాయణలాల్ బన్సీలాల్‌గారు బొంబాయి, శ్రీమతి మోహినీరెడ్డిగారు తిరువాన్కూరు లోని మావెలి కారానుండి తంతినంపిరి.

హాస్టల్లో ప్రాత విద్యార్థియగు శ్రీ డాక్టరు యస్. రామకృష్ణారెడ్డిగారు తాము ఉద్యోగ ధర్మంచేత రాజాలక పోయినందులకు దుఃఖించినారు. శుభసందేశమును గుల్బర్గాలో గంగాపూరు క్యాంపు నుండి పంపిరి.

బొంబాయి రెడ్డి సమాజ అధ్యక్షులగు ముదిరెడ్డిగారు బొంబాయినుండి తమ సందేశమును తంతిద్వారా పంపిరి. కాంగ్రెసు మంత్రాంగములోని ఒక మంత్రిగా నుండిన శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు తమ శుభ సందేశమును నెల్లూరినుండి పంపిరి. మైసూరులో మంత్రిగా నున్న శ్రీ హెచ్. పుల్లారెడ్డి బి. సి. యస్. గారు తమ ఆశీస్సులను బెంగుళూరి నుండి పంపిరి.

సర్ సీ. ఆర్. రెడ్డి ఆంధ్ర విద్యాపీఠ ప్రిన్సిపాలుగారు గుంటూరునుండి తమ ఆశీర్వచనము లంపిరి. అందరికంటే ముందుగా మహాసభకు నాలుగు దినాలు ముందుగానే పెద్ద తంతిని చెట్టినాడ్ మద్రాసునుండి వ్యవసాయ శాఖాధ్యక్షులుగా నుండి ఉపకారవేతనం పొందుచున్న రామారెడ్డిగారు "కనీసం హైదరాబాదులోనైనా రెడ్డి సంఘము వారు వృద్ధిపొందుచున్నారని సంతోషించినాను. మద్రాసు రెడ్డిసంఘమువారు మీనుండి గుణపాఠం నేర్చుకొనవలెనని కోరుతాను" అనితంతి నంపిరి. అందరికంటే యిట్లుండగా పూర్వాశ్రమములో శ్రీ పండిత చిదానందం వీరభద్రశర్మగారని పరిచితులై యిప్పుడు కాశీలో శ్రీ విద్యారణ్య పీఠమునకు జగద్గురుస్వాములై పీఠాధిపతులై శ్రీ జగద్గురు వీరభద్రశివాచార్య మహాస్వాములని పేరుగన్నవారీ క్రింది విధముగా తమ సందేశము నంపిరి.

"శ్రీ శ్రీ రెడ్డి వసతిగృహ రజతోత్సవ కార్యదర్శి గారికి- శుభాశిషః

మీరు మిక్కిలి శ్రద్ధతో పంపిన ఆహ్వానపత్రవలన రజతోత్సవానందమును తెలిసి మిక్కిలి యానందమైనది. అనేకకారణములవలన రెడ్డిహాస్టలు నిజాంరాష్ట్రమున విశేషఖ్యాతి గలిగినది. నూతన విద్యాప్రచారమున నదియే అందరికి మార్గదర్శియైనది. రజతోత్సవమే కాక స్వర్ణోత్సవ రజతోత్సవములు వైభవము వైభవముగ నిర్వహించుకొను పర్యంతమై రెడ్డిహాస్టలు సుస్థాపితమైనది. రెడ్డి ప్రముఖుల సాహచర్యమును గూర్చి రాష్ట్రీయ విపత్తైనను గర్వింపదగును.

రెడ్డిహాస్టలు స్వకార్యాధ్యక్షులై యేర్పడినను, ఆంధ్రమహాసభ, ఆంధ్రపత్రికలు, ఆంధ్ర సారస్వతము మున్నగు సార్వజనిక హితప్రచారమునకై కూడ తగురీతిగ తోడ్పడమొనర్చి యున్నది. రెడ్డిహాస్టలులోని విద్యార్థులు నేడు విద్యాప్రచారకులై రాష్ట్ర ప్రముఖులై యుండుటను గమనింపవచ్చును.

ఇట్టి రెడ్డిహాస్టలు రజతోత్సవము యొక్క సాఫల్యమును హృదయపూర్వకముగ కోరుచున్నాము.

ఇకముందు వసతిగృహమున నివసించు సర్వవిద్యార్థులకును కొంత ధార్మిక విద్యాబోధ పరమావశ్యకమని తోచుచున్నది. రెడ్డిరాజుల కాలపు వరాల ప్రమ సమారాధనకు ప్రస్తుత మెట్లున్నను వారు నడుమనుగుటలో సమర్థమైన సారస్వత ప్రచారమును తన్నిర్మాణమును సర్వోత్కృష్టముగ సాగగలదు విరజను [illegible] ప్రవర్తిల్లు గాక!"

ఈవిధముగా మొదటి దిన సభ ముగిసెను. రాత్రి ౧౦-౩౦ గంటలనుండి హాస్టల్ విద్యార్థులు వరవిక్రయ నాటకమును ప్రదర్శించిరి. స్త్రీలు పురుషులు కూడా పట్టుదల కలిగి చేయుటలు కలగా ప్రేక్షకులు క్రిక్కిరిసియుండిరి. నాటకం చాలా రమ్యముగా చక్కగా జరిగి అందరి మెప్పును పొందినది. టికెట్టు లేకుండా ఉచితముగానే నాటకాన్ని ప్రదర్శించినారు.

రెండవ దినము పగలు రెడ్డిహాస్టలు యొక్క ఎగ్జిబిషను జరిగెను. ఆ ఎగ్జిబిషను తిలకింపదగినదై [illegible] కార్యదర్శి [illegible]. మరియు రెడ్డిహాస్టలు [illegible] ఉత్సవమునకు వచ్చిన [illegible] జరిగెను. [illegible] కార్యదర్శి తెలుపవలసి వచ్చును.

రెడ్డి హాస్టలులో ఇదే సందర్భములో హాస్టలు విద్యార్థులగు మల్లారెడ్డి, [illegible] రెడ్డి, [illegible] మొదలైనవారు విద్యార్థులున్నూ రెడ్డి బాలికల హాస్టల్ విద్యార్థినులున్నూ చిత్రించిన చిత్రములను ప్రదర్శించిరి. వానిని చూచినవారందరున్నూ చాలా మెచ్చుకొనిరి. అందులో శ్రీ మల్లారెడ్డి, [illegible] రెడ్డి, [illegible] గారల చిత్రములు బహుమానములు పొందినవి. శ్రీ [illegible]

(౬ వ పేజీ చూడుడు)

గోలకొండ పత్రిక

తారణ సం. మాఘ బ ౨ సోమవారము

స్నాతకోపన్యాసము.

ఉస్మానియా విద్యాపీఠ స్నాతకోపన్యాసము ఆచార క్రమముగా ముగిసెను. తత్రభవాన్ మైసూరు మంత్రివర్గములోని పేరుమోగిన మంత్రి గారును, మద్రాసీలును, మన సరిహద్దువారును చిన్నప్పుడు మనరాష్ట్రము సరిహద్దులోనికి పిల్లవేరకై వచ్చి యుండినవారును, ఇప్పుడు గొప్ప పదవిలోనున్న దాసును సగు సర్. అర్కాట్ రామస్వామి మొదలియారు గారు మన విద్యాపీఠమునుండి సిద్ధమైన కొత్త స్నాతకవర్గానికి ఉపదేశముచేసిరి. ఈమధ్య వరుసగా మద్రాసీ హిందువ్రముఖులు కలయుపన్యాసాలకు ఆహూతులగుట విద్యాపీఠముయొక్క గొప్ప అదృష్టమనవలెను. గతసంవత్సరము మన విద్యాపీఠము నుండి డాక్టర్ బిరుదాన్నిపొందిన సి. రాజగోపాలాచారిగారు వచ్చియుండిరి. వారి యుపన్యాసము మేధఃపత్యూహము, ఈతివృష్టి స్పిరంశనంటిది, ఏదియుపట్టితేనాఃసు నాసకంగా... మాట్లాడినారని వినపుడనే అంతటి చతుర్యం మనుష్యులు కూడినట్టిది, రాజాజీగారు మద్రాసులో గతవారం ఒక తమిళసభలో మాట్లాడుతూ ప్రాంతీయ భాషలోనే విద్య, ఉన్నతవిద్యకూడా ఉండవలెనని సెలవిచ్చిరి, హైద్రాబాదులో మాట్లాడిన నాడు ప్రాంతీయవిద్యను ఎట్లో మరచిపోయి యుండిరి.

ఈసంవత్సరమే మరొక మద్రాసీప్రముఖులువచ్చినారు. వీరున్నూ మనవిద్యాపీఠమునుండి డాక్టరు బిరుదము పొందినారు అయినచో ఏనామహంసంస్థ అయిపోయిన ఉ. వి. పీఠమును చెప్పవలసిన రీతిగాచెప్పినారు. వీరున్నూ సి. ఆర్. గారివలెనే రాయలు, కాని వారు అయ్యంగారు. వీరు బ్రాహ్మణేతరులు, వారు ఉత్తరశ్రేణులు వీరు సర్. బిరుదాంకితులు,

స్నాతకోపన్యాసాలకాలం దాటిపోయింది. అది మెక్కు పైపోయినందున విపవరేసుం దిలిపోయినది. కేవలం విద్యాపీఠములో "విద్యాధికార్యాయ"నత్యంవద" "ధర్మంచర" "ఆచార్యదేవోభవ" ఇత్యాది ధర్మసూత్రాలు చేయకుపెట్టితే రణంలేకుండా... వయిగా అవస్ని ఆంగము తైత్తిరీయము నిమిత్తం కాలమునాటినుండి సి. ఆర్‌గారి కాలంవరకుచెప్పినారు. ఇక చెప్పేదేముంది అందువేత ఈ ౫౦ ఏండ్లనుండి స్నాతకోపన్యాసంలో నన్యాసంలోపాలు రాజకీయాలు మాటుపుట్టున్నా దట్టించేవానికి మొదలు పెట్టినారు. మన సర్ ఆర్కాటువారున్నూ అదేపనిచేసినారు. ఇంతమూలానికి వారు వేరే రాజకీయరంగము ఏర్పాటుచేసి అందరు భావాలను ప్రకటించవచ్చు కాని స్నాతకోపన్యాసపద్ధతిని మెర్కి వేస్తేనే నాగుటుంది పొందిగా స్నాతకోపన్యాసమును ఏర్పాటుచేసినారు. ఉపన్యాసమును విమర్శిస్తే... ఏంటారు, న్యాయం యేట్లు రమ ముద్రప్పలో రామునంటారు.

సర్ ఆర్కాటుగారు సి. ఆర్ వలెనే రెండవ్యాయమేచ్చే మొదటి కోస్తాయ చెప్పినారేము. ఉస్మానియా విద్యాపీఠము మొదలి వెంటనే మాధ్యమాసానపద్ధ్ధతి ఇంగ్లీసు భోధకావ్యాల్లో ఇంగ్లీషుకు చెప్పినారు. సి. ఆర్‌గారు రెండిటి చెప్పింది ప్రధాన మయిన ముద్దిమాటను ... వీరియా ఏర్పాటుకాపులో ... యున్నట్లుగా చెప్పిపోయిరి. సర్. ఆర్కాటు గారు ఇట్లన్నారు. ప్రపేకాన్ని సూచించి వాలాలాన్ని సంయుగామౌరాక వివాదముగాను (unsettled intersessional controversy) ... దర్శనాలు జరిగినవి" అని ముక్తస్వర్యా అని కొన్నారు. కాని మరొకవాక్యములో ఎంతో సి. ఆర్. గారి విధానమునే అవలంబించి వ్యంగ్యార్థముగా ఇట్లన్నారు, "యువకులు బాల్యమునుండి సన్నిహితముగా సంబంధము కలిగియున్న భాషలలో నొక భాషలో విద్య ఉత్తమముగా నేర్చుకొనగలరని దేశమందొక అభిప్రాయము బలియుచుగుచున్నది" యువకుల బాల్యమునుండి ఒకే ఒకభాషలో బాగా సంబంధముకలవారై యుందురు. అది తల్లి భాష, యువకుల బాల్యములో బహు ... సేర్చవాలరు. పైగా బహుభాషలతో సంబంధము కలవారుగా నుండరాలు, ఉండినచో వారికేదిన్ని సరిగాడాదనికూడా "దేశమందు అభిప్రాయము బలియుచున్నది" అని సర్. ఆర్కాటుగారికి తెలియునో లేదో. సర్. ఆర్కాటుగారు ఉద్దలో విద్య బలేపరుదుగా ఉంటం దని మెచ్చుకొన్నారు. ఇంగ్లీషుభాషా ప్రాశస్త్యము ఇంతంతగావని నొక్కిచెప్పినారు కాని రంటుకెత్తి మేసి వరికోడినచేసినను తను మహోపదేశమంత ఎక్కడకూడా మాతృభాషాబోధనుగూర్చి ముచ్చటించకపోయిరి.

కాని విద్యార్థులు స్వతంత్రముగా ఆలోచించవలెను అని నొక్కిచెప్పినారు. ఇది ఉపాధ్యాయులకుకూడా వర్తింపనని ఆను కోవచ్చునోరేమో! ఉపాధ్యాయులు రాజకీయ సభలలో, అవసరగలసభలలో పాల్గొన వచ్చునోరేమో! క్రమశిక్షణము (డిసిప్లిన్) లభించవిద్యార్థులతో వారుఉండవని సెలవిచ్చినారు. రెండుమూడు (వందేమాతరం ఆందోళనంతో మూడుమూడు) నాళ్ల గతదిదనైనా యుండెను. రెండు మూడు కమిషనుద్వారా విచారణజరిగెను. వారేమి అభిప్రాయమిచ్చియుండిరో యేమో? మన విద్యాపీఠములోని నీతి మత బోధ అపూర్వ ప్రవృత్తిపూర్వమని సర్ ఆర్కాట్‌గారు మెచ్చుకొన్నారు; రణనీతివిద్య విద్యార్థులలో అతికించారేదో, సైకామీషన్ వారేమను కొన్నారో అదియు తెలియదు.

సర్ ఆర్కాట్‌గారి యుపన్యాసముకో ... ఆర్థికరాజకీయ సమస్యలు ఎనిమిదిపాళ్లు చర్చింపబడినవి. ఇది సరిమైనపద్ధతిఅని మేమనుకోము. ఉందులోకూడా కాంగ్రెసువారిపై దెబ్బతీసినారు. కాంగ్రెసు విధానాన్ని చెక్కిరించినారు. కాంగ్రెసువై భారతదేశములో ఆసమానాన్ని చిన్న అభిమాను ప్రేమ భక్తి మనేవీస్తే మైనసేవలు ౧౯౦౫ నుండి చేసినారు ఆగస్ట ఎన్నికలలో ప్రజలు స్థాపించినారు. దేశములోని జనసామాన్యము సర్ ఆర్కాట్‌గారి కాంగ్రెసు విరసనముకో ... దవించవచ్చు నానారు. అయినా వరుస్య ... ఆసన్నవకురుకుచేస్తే ఏంటారు. స్నాతకోపన్యాసంలో ఆర్కాట్‌వారా లేక్పేవారా? కాంగ్రెసు నాయకులకు ఆహ్వానోపచారాలుచేస్తే బాగుండును.

మొత్తానికి సర్ ఆర్కాట్‌గారి స్నాతకోపన్యాసము ప్రస్తావించ ప్రటినిధి ... నరసుస్తికరముగా నేదయు ప్రకటించ విచారపడుచున్నాము.

జన పాలన సభ

హైద్రాబాదులో జనపాలన ఏకు పాలన సభ ... [illegible]

టప్పావాలీమొర

హైదరాబాదు సికింద్రాబాదు నగరాలలోని టప్పానౌకర్లు ఇంచుమించు ౨౫౦ మంది ఒక నెలక్రిందట గౌ॥ ఆర్థికమంత్రిగారిబంగ్లాకు తమ గ్రహాణాలను శ్రీవారికి కరపరచుటకై గుంపుగా వెళ్ళిరి. కాని మంత్రిగారు నగరములో లేకుండుటచే టప్పాఅధ్యక్షుని (నాజం) వద్దకువెళ్ళి తమ మొరలు వినిపించిరి.

వారి మొరలేమనగా:—

౧. తమకు జీతం చాలాతక్కువ ఇస్తున్నారు. ఈకష్టకాలంలో ఈ వేషణాకాలంలో కడుపునిండక చాలాఅవస్థపడుచున్నాము.

౨. తమనుండి పనిమాత్రం దిట్టముగా ఊపిరి లేరగనంతా తీసుకొంటున్నారు. తమకుకాస్త విరాముముకూడా దొరకునట్లు ఏర్పాటు చేయవలెను.

౩. ఇప్పుడుచాలాపనినిసిగొట్టులనంగా నౌకర్లను ఏర్పాటుచేసినారు. ఎక్కువనౌకర్లనునియమించవలెను.

ఈ మూడింటిని వారు కోరినారు. వారి కోరికలకు కారణాలు చూపించినారు. బ్రిటిషిండియాలోని పోస్టుమెన్ను లకు ఇప్పుడు ౩౭ రూ. వరకు జీతం దొరకుతుంది. ఇక్కడ ౨౪ రూపాయిలే ఇస్తున్నారు. ఇది గరిష్ఠజీతం, కనిష్ఠజీతం, చాలా కొద్దిపాటిది. ఇక్కడకంటే నాల్గింతలెక్కువగా బ్రిటిషిండియాలోను ౨౧౪ అంతలు ఇంగ్లండులోను టప్పాపై వ్యయం చేస్తున్నారు. ఇంగ్లండులో ఒక టప్పాస్థానం నుండి నగటున ... జాబులుబటవాడవుచున్నా, బ్రిటిషిండియాలో ... జాబులు పంచుతారు. కానిహైద్రాబాదులో ... జాబులు పంచుతారు. ఇంతటి అధికపని వనిచేస్తూ అవకాశ మెప్పుడు కల్పించుకోవలెను. రాత్రం యిరాణాలవద్దకు పోయి గంటలకొద్ది నిలిచి వారం పుట్టించ కాని పొయ్యేదెప్పుడు. ఇచ్చే కొద్దిపాటి జీతములో జీవించేదెట్లు అని టప్పాజవానులడుగుతున్నారు. టప్పాటిక్కెట్ల ధర మాత్రము రటాలున రెండంతలు పెంచిరి. దాన్ని కానసభలో ప్రవేశపెట్టకుండా కానిచ్చిరి. కాని యెప్పటిని ఆదుకుండా టప్పానౌకర్లజీతం రెండంతలుచేయరాదా. టప్పాశాఖ దేశసేవచేయునట్టిదనియు అది లాభదాయిగా నుండరాదని తెలిపినాము. ప్రజలకు బాధకలిగించు ... మేము పలుమారు తెలిపినాము. టప్పానౌకర్ల కొద్దిగాడున్నందున జాబులు సరిగా సకాలములో గ్రామాలకుచేరుటలేదని మొర ఎల్లప్పుడును వినవచ్చుచున్నది. హైదరాబాదు ప్రభుత్వమువారు టప్పావారిన్యాయమగు కోర్కెలు తీర్చవలెను. వారు మొరపెట్టుకొని ఒక నెల అయినను ఏమిన్ని నిర్ణయించలేదు. ఈ కష్టకాలములో కొంచెంగా వారి కోర్కెలను ఏర్పాటుచేయ భావ్యమని సూచిస్తున్నాము.

డాక్టర్ ... గారు

మ. మ. వ. నిజాం గారు ఇంగ్లీషుచేసి ... వ్రాసిన విషయము ... [illegible]

హైదరాబాదు నగరమలో ... [illegible]

తుంగభద్రా సేతుబంధము

౨౮ సు. వ. వారిచే శంఖుస్థాపన

ఏండ్ల తరబడి విచిత్రము యుద్ధ ఆందోళనం చేయుచూ కుదరు నిశ్చయమైన తుంగభద్రా సేతుబంధనం ౨౮ శీఘ్రకరినారు ప్రారంభమగును, మళ్లా పురంభర్త ఈపని ప్రారంభమగును. ఆసమయములో హైద్రాబాదువిక్కునములు ఒప్పన మ. మ. వ. నిజాంగారున్నూ కర్నూలువిక్కు ఒప్పన మద్రాసు గవర్నరున్నూ శంఖుస్థాపనలుచేయుచున్నారు. ఈ ఆనకట్ట పూర్తిఆయినతర్వాత కాలువద్వారా వచ్చు నీటినుంచి అటుమద్రాసు జిల్లాలోను యుతర జిల్లాలలోను ౩ లక్షల ఎకరాలకున్నూ ఇటు హైద్రాబాదు ఇలాకాలో ౩ లక్షల యెకరాలకున్నూ నీటి అనుకూలం ఏర్పడును. అటున్ను ఇటున్ను జలపాతములను సృష్టించి విద్యుత్తును సృజించబున్నారు.

జాతిద్రోహప్రచారము

దివ్యవాణి ది ౨౫—౧—౪౫వతేది సంచికలో మధుర నివాసి, రావుసాహెబ్ యర్. నటేశయ్యర్ బి. ఎ, బి. యల్ గారు హరిజన దేవాలయ ప్రవేశ చట్టమును రూపు మాపుటకై మద్రాసుహైకోర్టులో చేసిన అపీలు కొట్టివేయబడినదని లిటిగ ఫెడరల్ కోర్టు ... [illegible] ... వి. వేంకటనారాయణ. వరంగల్.

ఆంధ్రసోదరులకు మనవి

ఈసంవత్సరము జరుగబోవు ౧౨వ ఆంధ్రమహాసభ ... [illegible]

అన్నపనేని కమలాకరరావు
మ. దెన్నూరు

నాంపల్లి గిర్దావరుఆఫీసు
మహబూబ్‌నగర్ ౩౦-౧-౪౫.

... [illegible]

డి. రాఘవేంద్రరావు

... [illegible]

కొన్ని ఉర్దూపత్రికల అబద్ధప్రచారము

ఆర్యసమాజాధ్యక్షులగు విద్యాలంకార వినాయక రావు బ్యారిష్టర్‌గారు హైద్రాబాదు కాచిగూడ ఆర్యసమాజ వార్షికోత్సవములో ఇట్లు పలికిరి. ఆర్యసమాజముపై తమ ఆసహానం వెళ్లగక్కుచూ దానిపై ప్రచురణల్ని ... ఒక ఉర్దూ పత్రికలో అబద్ధప్రచారం చేస్తున్నారు. ... ఆర్యసమాజ సభలలో వేద ప్రాచీనతగూర్చి చెప్పుతూ తర్వాత మతాలన్ని దానిలోని సత్యములనే బలపరచెనని బిష్ణుయందు ఉపన్యాసాలు జరిగెను. తమమతము ఘనత పొగడితే ఉద్వేవాదు శాస్త్ర విమర్శస్తే ఎగిరి పడరాదు. పరుల విమర్శనంను సహించుటను ఇంకా ఈ పత్రికలు నేర్చుకోవలసియున్నది. అని చెప్పిరి.

భాషను పోషించరా
బలమును సాధించర
జన్మంచిన సార్థకంబు
జగతికి చూపించరా ॥తెలంగి॥
ఖరతఖండ మిట్టులా — పరుల నాశ్రయించుట
సారికాదు మాదగా — పౌరుషంబు తెమ్మురా
పులినిజూచి నక్క వాత — పెట్టుకొనిన రీతిగా
పరులజూచి తమ్ముమరువ — పుచ్చు పుర్రలో పెగా
తెమ్ము భారతీసుతా
క్రమ్మర వీక్షింపురా
దానిసత్య భారికుండి
తైతిలారి చూడరా ॥తెలంగి॥
ఎవరు ఏదు భాషకై — ఇంత శ్రమను జేశిరో
సుంతను యోచింపక — ఉన్నప్రియము వీడరా
ఆంధ్రభాష నుండ — ఇంగ్లీషు నుర్దులేలరా
అన్నిటిలో తెల్గుభాష — అధికంబనిచూడరా
తెమ్ము సోదరా
విజయమ్ము కూర్పరా
నీదుభాష వృద్ధికి
నియమంబు సల్పరా ॥తెలంగి॥
ఆంధ్రసోదరా — నిదురమేల్కొనరా
అవనిలో నీహక్కుల — వశ్యము గొనరా
సారస్వతాభివృద్ధి — సల్పబూనరా
తెల్గుదేశ, శేషభాష — దీక్షబూనరా
భాగ్య కంకణంబుచే
భాషసేవ సల్పరా
జయమునొసగు తల్లికి
జేజేల పాట పాడుము ॥తెలంగు॥

దేవులపల్లి దామోదరరావు
ఓటగిల్లా

విద్యాభివృద్ధి సభ

దౌలత్ సంస్థానం ౩౦-౧-౪౫

మెదక్ జిల్లా విద్యా శాఖాధికారులగు మౌల్వీ మీర్జా మహమూద్ అలీబేగ్‌గారు అధ్యక్షత వహించిరి.

... [illegible]

నవ్వుల...

...చిత్రించ...

[illegible]

[illegible]

ఇ[illegible]ఫె[illegible]టో[illegible]త్రో

రాజ్యోపునంతతిని నంతోషకరమైనదిగను

ఆరోగ్యకరమైనదిగను తయారుచేయుడు:

శిశువుల యొక్క మృదువైన జీర్ణకోశములను వృద్ధిపరచును. మరియు వారిని అన్నివిధములైన శిశురోగములనుండి కాపాడును. పండ్లు వచ్చునప్పుడు కలుగు జబ్బులకు చాలా ప్రయోజనకరమైనదని నిరూపింపబడినది.

అన్ని చోట్లను దొరకును

తయారుచేయువారు:—

హైదారాబాదు కెమికల్ అండ్ ఫార్మస్యూటికల్ వర్క్సు లిమిటెడ్

Khan andsons) హైద్రాబాదు - దక్కన్

పూర్తిగా నయముచేసి కొనుటకు

[illegible] ట్రేడ్ మార్కు

జాండువారి

కాంఫో కోడి-వాసక

1. [illegible] శ్వాసలో దగ్గును నివారించును.
2. అన్నిరకమైన మరియు దీర్ఘకాలమునుండి ఉన్నరోమ్ములను [illegible] పూర్తిగా నయముచేయును.
3. మరియు ఇతర [illegible] జబ్బులను [illegible] చేయును. [illegible]

జాండుఫార్మావర్క్సు, లిమిటెడ్ బొంబాయి.

నైజాంరాష్ట్రపు ఏజంట్లు

డి. జె. పారిఖ్ అండుకో, సికిందరాబాదు

బలహీనమైన బిడ్డలకు

డాంటే

బాలామృతోషము

పుష్టియున్న, బలమున్న

ఆరోగ్యము నిచ్చును

శ్రీ అంబాళ్ పొడరాను నెం! నస్యము.

[illegible]

శ్రీ అంబాళ్ అండ్ కంపెనీ

తపాల్ పెట్టె నెం. [illegible] మదరాస్

[illegible]

హాబ్బె డబ్బ

రిజిష్టర్ సర్కార్ ఆలీ నెం [illegible]

పిల్లల మొగుళ్ళరోగము లేక దగ్గు జ్వరము కడుపునొప్పి మలబద్ధకము ఉబ్బసము నిమోనియా మరియు పిల్లల అన్నివిధములైన వ్యాధులకు రామబాణము వంటిది.

౭౨ మాత్రల వెల ౧ రూపాయి

౧౨ మాత్రల వెల ౪ అణాలు

వాడే రీతితో దొరకును

ప్రతి గ్రామములో

ఏజంట్లు అవసరము

మీరు తొందరగా దరఖాస్తుఇచ్చిన యెడల చాలాకమీషను ఇవ్వబడును

దేశి దవాఖానా

ఫోన్ నెం [illegible]

బంజాపా మార్కెట్టు వద్ద

హైదరాబాదు - దక్కన్

SHARLA SNUFF

సరళ-నస్య

SHARLA SNUFF Co.

సరళా నస్యము

నిర్మలమైన పొగాకుచే తయారుచేయబడినది. ఒకసారి ఉపయోగించి చూచిన దానిగుణము మీకు తెలియును.

ప్రతి దుకాణములో దొరకును

జి రఘునాథ్‌మల్ బ్యాంకర్

[illegible] హైద్రాబాదు- దక్కన్.

అన్నిరకముల బ్యాంకు వ్యవహారములు పరసము పద్ధతులలో జరుపబడును.

బ్రాంచీలు—

[illegible]

[illegible] హైదరాబాదు దక్కన్

ప్రకటన

హర్రాజు చింతకాయ, తునికి ఆకు సన్ ౧౩౬౦ ఫస్లీకొరకు అబుమహక్కము మొతమది మాలుజుస్తేటు అనరేబలు రాజధరం కరణ్ బహదుర్ (అసఫ్ జాహి)

సమస్తజనులకు తెలియజేయడము యేమనగా మాయిలాకా గ్రామములు మిరిజపురం, ననుకంటి, చి[illegible], తా॥ ఆమీరుపేట లాలపేట, కిశన్ గూడ సోలపేట, [illegible]పురం తా॥ [illegible] కొండ కటకన్‌పల్లి [illegible] జాగీరు చింతకాయ మరియు మిరిజపురం, [illegible] జంటావరం, తా॥ అమీరుపేట [illegible] [illegible] తారీకు [illegible] సన్ ౧౩౬౦ ఫస్లీ రోజు శనివారము [illegible] దప్తరులో [illegible] వాండ్లు [illegible] కలరు.

ఇట్లు

మహమ్మదు [illegible] మొతెహమీమూలురుకుమన్న [illegible]

సరస్వతీ పాకెట్ డిక్షనరీ

[illegible] సుమారు 17,0[illegible] [illegible] రు. 3-0-0

పేజీలు 840 **సంపూర్ణభక్తవిజయము** వెల 6-0-0

[illegible]

పేజీలు 1168 **వస్తుగుణప్రకాశిక** వెల రు 6

[illegible] రు. 6-0-0 [illegible]

నవలలు-నాటకములు-కథలు

[illegible] సరస్వతీ గ్రంథమండలివారిచే 4[illegible] నవల, 11 నాటకములు, 28 కథలపుస్తకములు [illegible]

[illegible]—పబ్లిషర్సు సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసేది.

ప్రాణనాథ ఫార్మసీ

ప్రదర-సుధారిణి (స్త్రీలకు కరప్రసాదిని) ఈమందు తెల్లబట్ట, తెలుపు, ఎరుపు ప్రదర సంబంధములకును రామబాణము. నూతన కాక పురాతనవ్యాధికికూడ గ్యారంటీగ కుదురును- [illegible] మందును ఒకసారి [illegible] గుణము తెలియగలదు. వెల రూ

పుష్టి సుధా చూర్ణము మూత్రములో లేక స్వప్నములో పోవుచున్న చో సీచూర్ణము దానిని [illegible] కలుగ జేయును. ఎటువంటి పలచని ధాతువునుకూడ కుదిర్చి గట్టిగ సంభోగ సామర్థ్యము లేనివారికి ఇది అమృతమువంటిది. వెల రూ

సోంజాక్ శత్రు శరరోగమును భయంకరవ్యాధి దేహమునకు [illegible] [illegible] మంట ఎరుపు తెలుపుకగలను [illegible] బాగుచేయబడును. వెల రూ

ఏజంట్లకు మందులకు యీ క్రింది అడ్రసుకు వ్రాయండి వీరిమందు అన్నిచోట్ల దొరుకును

సోల్ ఏజంట్లు—

నలినీకాంత్ అండ్ బ్రదర్సు

3199 పాతజెయిలురోడ్డు, సికిందరాబాదు - దక్కన్

ఏజంటు- కె. పుల్లయ్య, యం. రాములు, మహబూబునగరము

గృహిణులందరికీ

మంచి [illegible]

న్యాఫో యింకవిసరు స్కారలేదు — యింక దంప నక్కరలేదు — న్యాఫో

వివిధరీతులుగా భోజనాలయమునకు సమర్థత మీపిల్లలకు మంచి తినుబండారములు [illegible] రుచికరములగు వస్తువులను మీపిల్లలు కొరకు యింటి యజమానునకు యతని స్నేహి[illegible]కును కావలసిన తీపి పదార్థములను సమ[illegible] మీయింటికి కావలసిన ప్రతివస్తువును సిద్ధ[illegible] పూరగాయ మొదలగు[illegible] [illegible] కావలసిన వస్తువులను[illegible]

మొజంజాహిమార్కెటు గుల్జా మా ప్రదర్శనాలయమునకు [illegible]

నేషనల్ ఫుడ్

[illegible]

సదాశివపేట సమాచారము

ఈ గ్రామములో పీదల పేరట ఒక ఫండు చేయబడినది. అందులో యించుమించు ౪,౫ వేల రూపాయలు ప్రోగైనవి. ఈఫండునుంచి యెల్లప్పుడు పేదలకే సహాయము చేయుదురు. ఇందులోనుంచి ౫౦౦ రూపాయల ప్లేగు ఔషధములు తెప్పించి కేవలము పేదలకు ఉచితముగా యివ్వబడుచున్నవి. ప్లేగుఔషధములక్రింది మహాను భావులు యిచ్చుచున్నారు. శ్రీ బచ్చురామన్నగారు శ్రీ వెల్లిగితేజప్ప గారు శ్రీ మంతం సంగయ్యగారు శ్రీ శంకర్‌దేవ్ మంత్రి ఆర్యసమాజము సదాశివపేటగారు. వీరలే కాక యిక్కడి ఒక మార్వాడి సజ్జనుడు తనస్వంతం ౧౫౦ రూపాయల ప్లేగు ఔషధములనుతెచ్చి ఎల్లరకు ఉచితముగా యిచ్చుచున్నాడు. ఈ సజ్జనుని నామము భవరీలాల్ (రామకుమార్) ఈ ఔషధములచే జనులు చాల లాభమును పొందుచున్నారు. సర్కారి డాక్టరు గారు కూడా ప్రతి గుడిసెకు వెళ్ళి జబ్బుగలవారికి చికిత్స చేయుచున్నట్లు కానబడుచున్నది.

ఇక్కడి శ్రీమంతులగు శ్రీ చంద్రక సంగయ్య గారి మేనల్లుడగు శ్రీ శివరామయ్యగారు ప్లేగు వ్యాధిచే మరణించెను. వీరలు వైశ్యులు కాని మరణించిన శవమును వైశ్యులు మోయక అమాలీలచేత మోయించి అంత్యేష్టి సంస్కారములు చేయబడినవి. ప్లేగు పేరువినగానే భయపడి ఒక వైశ్యుడైనా శవమును ముట్టకపోయిరని తెలియుచున్నది. ప్లేగు అనిన వైశ్యులకెంత భయమో ఏమో తెలియదు.

ఘోరమైన దుర్ఘటన

౨౫-౧-౫౪ సాయంత్రం నాలుగు గంటలకు ఇక్కడ హృదయమునకు దుఃఖం కలిగించునటువంటి ఘోరమైన దుర్ఘటనజరిగెను. తుల్జాపూరు మిదుటనుంచి సికింద్రాబాదు పోవు మోటరు పోవుచుండెను. ఆమోటరు వైపోవుచుండగా బహద్దూర్ అలాడ్డీన్ అండు కంపెనీ అని వ్రాసియుండెను. ఆ మోటరు నంబరు [illegible] దేని కి పాటులో పీదలకు పోవుచుండెను. ఎనిమిది సంవత్సరముల వయసుగల ఒక బ్రాహ్మణ బాలునికి మోటరు డక్కరు తగిలినంత మాత్రానే ఒక భయంకరమైన ధ్వని ఎగిరెను. ఈ బాలునిచేయి పడుచునుండగా, భయంకరమైన ధ్వనిని విని దవాఖానా నుండి డాక్టరుగారు వచ్చునంతలో మరణించెను. మోటరు కేడుకు వారిధారపైనుండి పోయెను, మెదడు యెగిరి ఒకవైపు పడెను. దానిని చూచుటకే వచ్చినవారి హృదయముపై ఈ దుర్ఘటన ప్రభావము భయంకరముగా పడెను. దని పోలీసువారు స్థానిక శ్రీరామగోవిందరావుగారు పోయిరి. శ్రీవారు ఎల్లరికి ప్రేమ పూర్వకముగా ఓదార్చిరి. ఆ బాలుని అంత్యేష్టి సంస్కారము చేయబడెను.

హనుమకొండ

౧) రాజరాజ నరేంద్రాంధ్ర భాషానిలయము(ఇం)వ వార్షికోత్సవము ౧౦-౧౧-ఫిబ్రవరి ౧౯౫౪ వ లోకి జరుపబడును. శ్రీకాకుళం, ఏలూరు, విజయవాడ మొదలగు ప్రాంతముల నుండి పండితులు, కవులు, విద్వాంసులు దయచేయుదురు. కావున భాషాప్రియులందరు ఎల్లవారును సకాలమునకు విచ్చేయ ప్రార్థితులు.

"ఓరుగల్లు ఆర్యసమాజ వార్షికోత్సవము అతివైభవముగా జరిగెను. సర్వధర్మసమ్మేళనముగురించి పలువురు ఉపన్యసించిరి. ... ఈ సందర్భములోనే శ్రీ... [illegible]

లింగంపల్లి లియణా

ప్రజల ఆలజడి

౩౦-౧-౫౪

వారముక్రిందట లింగంపల్లిలో యిద్దరు ఒకరితో ఒకరు వాదులాడుకొనిరి. ... [illegible] ... ఈ విషయమై గ్రామములో చాలా కలవరము కలిగెను. ... [illegible] ... అందువలన ప్రజలలో ఆలజడి గలిగినది.

ప్రభుత్వ ప్రకటన

౧. ఆహార విషయము ప్రతి యొక్కరికి సంబంధించిన దగుటచే, ఆహార విధానము తయారు చేయబడును, దానిని అమలులో ఉపయోగించుటను ప్రభుత్వమువారు ప్రజాభిప్రాయమునకును ప్రజాసహకారమునకును మొదటినుండియు ఎక్కువ ప్రాముఖ్యత నిచ్చుచున్నారు. గ్రామ ఆహారకమిటీలు, సమస్త తాలూకాలలోను, జిల్లాలలోను గల ఆహార సలహా సంఘములు, కేంద్ర ఆహార సలహా సంఘము — ఇవన్నియు ఒక గ్రామము మొదలు నగరము వరకుగల అన్ని తరగతుల ప్రజలయొక్కయు అభిప్రాయములను తెలుసుకొనుటకే నిర్మింపబడినవి. గత సంవత్సరము అనుభవించిన అనుభవము ఈసంస్థల ఉపయోగమును దృఢపరచినది. ఆహారవిధానము యొక్క సూత్రములు నిర్ణయించుట యందుఇవి ఎక్కువ సహాయకారులుగ నుండెనని తెలిసినది. ఆవిధానమును సరిగా అమలులో పెట్టుటకు ఇట్టివేఇంకను ఎక్కువ సంస్థల అవసరములో కలదని తెలిసినది. రాజ్యము యొక్క పలు ప్రాంతములలో మాల్గుజారీ అధికారులు సహకార సూత్రములపై స్థానిక ఆహార సమస్యను పరిష్కరించిన విధము ఇప్పుడున్న పద్ధతిలోగల పెక్కు లోపములు ఇట్టిసహకార పద్ధతినవలంబించిన తొలగునని నిర్ధారణయైనది.

౨. కేంద్ర ఆహార సలహా సంఘమువారు సహకార పద్ధతిపై రైతుల యొక్కయు, వాడుకదార్ల యొక్కయు వర్తకుల యొక్కయు ప్రతినిధులచే ధాన్య సేకరణము, పంపకము ఏర్పాట్లుచేయవలెనని ప్రభుత్వమునకు నివేదించిరి. ఈవిషయమై స్థానిక పత్రికలు కూడ ఆలోచించి ప్రభుత్వమువారి విధానమును తప్పక అనుసరింపవలెనని సిఫారసు చేసెను. సహకారపద్ధతి రెండువిధముల మంచిదని తేలెను. వ్యక్తిగతమైన ప్రయత్నములో సహజముగ నుండు లోపములు సహకారపద్ధతిపై చేయబడు ఉమ్మడి ప్రయత్నములో లేకపోవుట జరుగుండగా, సహకారపద్ధతిలో ప్రజలకు శిక్షణముకూడ లభించును. రైతులు వాడుకదారులు పరస్పర లాభదాయక సంబంధములను ఏర్పరచుకొనుటద్వారా సహకార లాభము కల్గును.

౩. అన్ని జిల్లా ప్రధాన పట్టణములందును సహకార తాలూకా అభివృద్ధి సంఘములు (కోఆపరేటివ్ తాలూకా డెవలప్‌మెంట్ యూనియన్స్) ప్రస్తుతము స్థాపింపబడుచున్నవి. తర్వాత ప్రతి తాలూకాయందు ఇట్టి సంఘములు పరిస్థితులు, సానుకూలమైన వెంటనే స్థాపింపబడును. సహకార సంఘములన్నియు వెంటనే స్థాపించబడును. సహకార సంఘము నొక్కొక్క రు. విలువగలషేరు కొనగలిగి తాలూకా వాసియైన ప్రతివ్యక్తియు దీనిలో సభ్యుడు కావచ్చును. యూనియన్ల వ్యవహారము తాలూకా కమిటీలు చక్కబెట్టును. అవి మొదలు తెం గ్రామముల కూటమునకై పనిచేయుచున్న సబ్‌కమిటీలు ప్రాతినిధ్యమువహించును. ఈ తాలూకా యూనియనుకు ఆ తాలూకా తహసీల్దారు అధ్యక్షుడుగ నుండును.

౪. ప్రథమములో తాలూకా యూనియను వ్యవసాయశాఖ పక్షమున ప్రచారము చేయును. వ్యవసాయమున కవసరమగు సామాగ్రి పంచిపెట్టుట రిలువలను సరఫరా చేయుటయు, సప్లయిశాఖవారును, హైదరాబాద్ కమర్షియల్ కార్పొరేషన్‌వారలు మంజూరు చేసిన వేరుసెనగ, నువ్వులు, బియ్యము, చింతపండు బెల్లము, పప్పుదినుసులు మున్నగువస్తువులగురించి దిగుమతి ఎగుమతి వ్యాపారము పంచిపెట్టు పనియుచేయును తక్షణము చేయువారి సంఘములు నిర్మింపబడుచున్నవి. వీటి అనుభవముగల స్థానికులే యుండురు. వీనికిగల పనినిమిత్తము కూడ ఇవ్వబడును. పర్మిట్లు పొందుటకై తప్పక తక్షణము చేసినవారు యూనియను నుండి పెర్మిట్లబడుదురు. పర్మిట్లు విషయములో వీరు ఏజంటులుగా సప్లయిశాఖవారి చేతను, కమర్షియల్ కార్పొరేషన్ చేతను పరిగణింపబడుదురు.

౫. పెట్టుబడిగల యూనియనులు హైదరాబాద్ కమర్షియల్ కార్పొరేషన్ పక్షమున ఆహార ధాన్యములు తమ ప్రాంతములో కొనుట కధికారమునుండును. అట్లుకొనిన ధాన్యములు స్థానికావసరముల నిమిత్తము నిలువచేసియుండవచ్చును. హైదరాబాదు కమర్షియల్ కార్పొరేషన్‌వారు వ్యాపారము చేయగోరు యూనియనునకు సాయము చేయును. ఉదాహరణమునకు మహబూబ్‌నగర్ ప్రెస్మాసెట్టు అర్బర్ క్రింద యూనియన్లు ధాన్యము కొనవచ్చును. ఇట్లుకాక వారి ఆర్డరుతో ఏజంట్లుగ కమర్షియల్ కార్పొరేషను అమ్మవచ్చును. మరియొకటి అధికారము యూనియనులకు లేకపోలేదు. నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాల వంటి కొన్ని ప్రాంతములలో యూనియన్లు ధాన్యముల యితరఆహారదినుసులు కొని స్థానిక వాడకమై నిలువచేయవచ్చును.

౬. యూనియనులు బాగుగా నభివృద్ధిచెందిన తాలూకా స్థానిక యూనియన్లకు మాత్రమే ఇవ్వబడును. అప్పుడు ఆర్డరుకంటే ఆహార ధాన్యములు కొనుట నిలువచేయుట మున్నగుపనులకు కూడ ఇవ్వబడును. సప్లయి శాఖయు, సహకారశాఖయు ఈపనికి ప్రత్యేకమైన ఏర్పాట్లుచేసి లెక్కల తనిఖీ ఏర్పాట్లు కూడ చేయును. ఈవిధముగ తాలూకా యూనియనులు రైతుల వ్యవహారములు క్రమముగా పరిశీలించి తాలూకాలో ఒకగొప్ప సంస్థకాగలదు. రైతుల యొక్కయు, వాడుకదారుల యొక్కయు పరస్పర యొక్కయు పరస్పరలాభమునకై పనిచేయగలదు.

౭. తాలూకా యూనియనులు అభివృద్ధిచెందుటనే గ్రామములో సహకార ధాన్యపు బ్యాంకుల స్థాపనను మూల్యాధారికొనబడును. సహకార శాఖయు ప్రయత్నించుచున్నది. ఇప్పటిక్రమము గ్రామాభివృద్ధి సంఘములుగ మార్చి కొన్ని ప్రాంతములలో కొన్ని గ్రామములలో ఇప్పటికే [illegible] ... కొన్ని ప్రాంతములలో ఉమ్మడి ... వారు కోరుట ప్రారంభించిరి. ప్రభుత్వము వారు సమాహరించి ధాన్యములు పప్పులకు ఋణమువ్వ బడును. దానికి వచ్చిన లాభము వాటాదార్లకు పంచిపెట్టబడును.

౮. ప్రస్తుతమేర్పడు గ్రామాభివృద్ధి సంఘములు ప్రతి గ్రామము ... [illegible] ... గ్రామ ఆహారకమిటీలు తో లగింపబడి లేపపతులు చేయుచున్న గ్రామ ధాన్యపు బ్యాంకుల బదులు ఏర్పరచబడును. ఈబ్యాంకులు ఎన్నుకొనబడిన కార్యకారిణీసమితి ద్వారా వ్యవహరించును. బాగుగా నడుపబడుచున్న బ్యాంకులను వ్యవసాయశాఖవారు రైతులకిచ్చుటకొరకు మంచివిత్తనములు, ఎరువులు, వ్యవసాయపు పనిముట్లు పంచిపెట్టుటకు ధాన్యపుబ్యాంకులను తమడిపోగా ఏర్పరచును. సాధ్యమైనచోట్ల ప్రభుత్వమువారు గోదాములు కట్టుటకై ధనసహాయము చేయుదురు. ఇందుకై ఒకనిధిని తయారుచేయుట ప్రభుత్వమువారు ఆలోచించుచున్నారు.

౯. తాలూకా యూనియన్లు, గ్రామధాన్యపు బ్యాంకులు సంతృప్తికరముగ ఏర్పడి పనిచేయుచున్నచో ప్రభుత్వమువారు త్వరలో హైదరాబాదు కమర్షియల్ కార్పొరేషను హైదరాబాదు కోఆపరేటివ్ కార్పొరేషనుగా మార్చబడును. ఈవిధమైన సహకార సంఘములకు చుక్కాని యూనియన్లుగ ఉండగలదు. గ్రామధాన్యపు బ్యాంకులు తాలూకా యూనియనులకు అనుబంధములుగను, తాలూకా యూనియనులు కార్పొరేషనుకు అనుబంధములుగ ఉండును. రాజ్యమందలి ఫలసాయమును అమ్ముటకున్ను, రైతుకు సహాయపడుటకు అవసరమైనవస్తువులను సరఫరా చేయుటకును ఇదియొక మహత్తర సంస్థగా ఉండగలదు.

౧౦. ఇప్పుడు రాజ్యములో వివిధ ప్రాంతములందు ౭౦ సహకారధాన్యపు బ్యాంకులు కలవు. ఇప్పుడున్న ధాన్యసహకార సంఘములు తాలూకా డెవలప్‌మెంటు యూనియనులుగా మార్చబడుచున్నవి. ఈధాన్యపు బ్యాంకులలో చేసిన ప్రారంభమువల్ల ప్రభుత్వ ప్రజానాయకుల సంపూర్ణ బలమును పొంది రాజ్యములో వివిధమైన సహకారోద్యమము విస్తరించుట కేర్పడియున్నానంతర కాలములో రైతాంగమునకు రానున్న ఇబ్బందులను తొలగించునని ప్రభుత్వమువారు విశ్వసించుచున్నారు.

౧౧. ఆహార సంరక్షణ దృష్టితో చూచినయెడల పైనవివరింపబడిన సంఘములు రెండువిధములుగ ఉపకరించును. రైతుల ఫలసాయమును అమ్మిపెట్టుటయు, వ్యవసాయము లేనివారికి ఆహారధాన్యములు సరఫరా చేయుటయు, పట్టణ ప్రాంతములలో ఇట్లుకాక సరఫరాను సక్రమపరచుటయుట. వాడుకదారులే సహకార సంఘములుగా ఏర్పడినగాని వారికి లాభములేదు. రాజ్యములోని ముఖ్యమగు పట్టణములందును రేషనింగు ప్రవేశపెట్టబడుండుటచే వాడుకదారుల సంఘములు ఏర్పడిన చవకగా ఆహారములు పెట్టుకొని [illegible] సహకారిగా యుండును. పట్టణవాసులు ఈఅవకాశమును ఎట్లుఉపయోగించుకొందురో ప్రభుత్వము గమనించగలరు. ప్రభుత్వమువారు ఈ పట్టణములకు తోడ్పడుదురు.

౧౨. రైతులయొక్కయు వర్తకులయొక్కయు సహకార సంఘములొక్కప్రక్కను వాడుకదారుల సహకారసంఘములు లొక్కప్రక్కను ఏర్పడినచో ఆహారమునకు సంబంధించిన అన్నివిషయములందును ప్రజాభిప్రాయమును కనుగొనుట సులభమగునని ప్రభుత్వమువారు భావించుచున్నారు. తాలూకా, జిల్లా ఆహార సలహాసంఘములు క్రమక్రమముగా ఈకొత్త ప్రాతినిధ్యసంస్థలకు అందును. ఆహారధాన్యములనుగురించి మాల్గుజారీ అధికారులు ప్రాతినిధ్యము వహించు సంస్థగా చేయక ఇదిగ్రామసహకార సంఘములు లేని చోట్ల యేర్పాటు చేయుట ఆహారధాన్యములను కొనుట, నిలువచేయుట మున్నగువిషయములు వీరిలో ఉన్నప్పటికిని తాలూకా యూనియనుపనిని నిర్వహించుట వీరివల్ల ఉద్యోగులలో మిక్కిలి విశ్వాసము కలుగును. చాలావరకు తగ్గను ప్రస్తుతము పరిస్థితులలో నిజముగా ఆబద్ధమైన ఉద్యోగులపై ఆధారపడవలసిన పని ఉండదు. దీనివల్ల ప్రజాభిప్రాయముకూడ బలపడును. ఆహారపరిపాలనమునందలి లోపాలోపములను తెలిసికొనుటకుకూడ వీలగును.

To Let



To Let

Golkonda Patrika

Vol 19 No 74 | Published on every Monday and Thursday, Hyderabad - Dn | 5 - 2 - 45

పాకిస్థాన్ సంచకారం

సింధులోని హిందూ హత్యలు ఘోరాలు

సింధు హిందూనాయకులగు శ్రీ శ్యామదాసు పి. గిద్వానీగారిట్లు ప్రకటించినారు:—

"హిందూస్థానములో హిందువుల ఆధిక్యతక్రింద ప్రభుత్వంక్రింద ముస్లిములుండుటను సహించము, అని జినాబు జిన్నాగారన్నారుగదా. అటులైతే ముస్లిముల ఆధిక్యతగల మండలాలలో హిందువులు వారిక్రింద ఉండేదాని కెందుకిష్టపడరాదు. సింధులో హిందువులు నాటికే ఆ విధంగా ఉన్నారు. పంజాబులో బెంగాలులో అలా ఉన్నారు. ఇప్పుడు అంతా హిందూనిస్సహాయులు ముస్లిముల ఆధిక్యతను మాత్రం సహించగలరా?

"మా పాకిస్థానాలో అల్పసంఖ్యాకులకు న్యాయం ప్రసాదిస్తాము" అని జిన్నాసాహెబంటున్నారు. ఇప్పుడు సింధులో ముస్లిం మంత్రివర్గంలో ముస్లిములీగులో ముస్లింపాలనముండినా సింధును బొంబాయినుండి వేరుచేసినతర్వాత ఎన్ని ఘోరాలు జరిగెనో చూడండి. సర్కారీ లెక్కల ప్రకారమునవాబ్షా జిల్లాలోని మంజిల్ పూర్లో ౧౨౫ హిందువులను బాంబ్ చేసిరి. ౧౦ హిందువులను సజీవముగా కాల్చివేసిరి. ౧౩౪ గురు ఇండ్లను భస్మముచేసిరి. ౪౬౦ హిందువుల గృహములను లూటీచేసిరి. ౬ హిందూ స్త్రీలను లేవదీసుకొనిపోయిరి. సింధును ఓస్రేటి మెజారిటీతో గెలిచిరి. గత ౮ ఏండ్లలో రంటే ఈ ౬ ఏండ్లలో జరిగినన్ని హత్యలు మరే స్థలమున్నా జరుగలేదు. సింధు మొత్తములో హిందువుల యాస్తి ఎక్కువ లేదు. [illegible] సల్తనతులు హిందువుల యెడల అన్యాయముగా లాగుకొని ఆక్రమించుకొన్నారు.

ఇలాగా హిందువులు సింధు రాష్ట్రాన్ని పూర్తిగా వదలి వేరొకచోటికి వెళ్లిపోయిరి."

౧ లక్ష రూ॥ సొమ్ము దొంగతనము

హైదరాబాదు దివానుగారగు సర్ మిర్జా ఇస్మాయిల్ గారి సతీమణి రైల్లు ప్రయాణం చేస్తుండగా ఆమె నౌకర్లలో ఒక మంచిబట్టను ధరించిన లఘుబుగాసు స్నేహించేసుకొని నేను లేడీఇస్మాయిల్ గారిని బాగా యెరుగుదునని చెప్పెను. హిందూపురంలో రెడ్డిగారు దిగినప్పుడు ఆమె లక్షరూపాయిల విలువగల నగలసంచిని నౌకరుచేతికిచ్చి ఆమెయుస్వాగతమియ్య వచ్చినవారితో సల్లాపాలు చేస్తూఉండిరి. హైదరాబాదు గారు నౌకరువద్దకుపోయి లేడీగారు సొమ్ములు తెమ్మన్నారు అని అడిగి తీసుకొని పై నరిపోయాడని అంతర్ధానమైనాడు. పోలీసువారికి ఫిర్యాదు [illegible] వారు పరిశోధనచేయ మొదలుపెట్టినారు.

వేసవి వెనుగట్టుకన్న చచ్చేది మేలు

గాంధీగారి ఆదేశము

అనేక సంవత్సరాలనుండి స్వాతంత్ర్య దినముగా జనవరి ౨౬ ఏర్పడియున్నది. అనాడు దేశ సేవకులందరు స్వాతంత్ర్య శపథము చేయుదురు. ఈ ౨౬ జనవరినాడు దేశమంతటను అట్టిసభలు జరుపవలసి యుండెను. అనేక నగరములలో ప్రాంతాలలో బ్రిటీషు ప్రభుత్వము దాన్ని నిషేధించెను. కొన్నిచోటులలో కొందరిని అరెస్టు చేసిరి. ఇది యిట్లుండగా గాంధీగారి ఆదేశానుసారము బొంబాయిలోని దేశసేవకులు ఇద్దరు వరుసగా వీధులందు ఊరేగింపు చేసిరి. గ్రాంటు రోడ్డు [illegible] ముగువారలు కట్టుకొని వెళ్లిరి. పోలీసువారు వారినడ్డగించి వదలగా పోరాడు. వదలను అనిరి, వారు వదలనువదలలేదు. వెనుదిరుగలేదు. పోలీసులపై తిరుగుబాటుచేయలేదు. తుదకు పోలీసులే సంబంధుల కి దెబ్బతిని వెళ్ళిపోయిరి. అనాడు సాయంకాలము ప్రార్థన సమయములో గాంధీగారిట్లు సెలవిచ్చిరి.

"నిర్మాణ కార్యక్రమమే ముఖ్యమైనది అనే స్వాతంత్ర్యసాధనకు, ఇండియా స్వాతంత్ర్యమంటే మానవలోకములోని అణగద్రొక్కబడిన వారి స్వాతంత్ర్యమని అర్థము. నేను ఇప్పుడు చేపట్టిన వ్రతమును సాగించుటలేను. కాని ప్రజానిర్మాణ కార్యక్రమమందు ఎవ్వరైనా అడ్డం వస్తే ప్రజలు తమప్రాణాలైనా అర్పించాలి [illegible] ఈనాటి ప్రాతఃకాలములో అట్టిసభ జరుపుటకు సంకల్పించెను. [illegible] ఎవరైనా అంతరాయం [illegible] యుద్ధంచేసే [illegible] పోలీసువారు [illegible] ఈ లక్షణాలుండే వారు [illegible] దీక్షగొన్న స్వాతంత్ర్య ప్రమాణమునకు మాట ద్రోహం చేసినవారైయుందురు. [illegible] స్వాతంత్ర్యం [illegible] "అను మంత్రం [illegible] సాధించుటకు [illegible] అహింస.

ఇండియా పైనుంచి ఇండియాకు వ్యతిరేక ప్రచారము

అమెరికాలో ఇంగ్లీషు ప్రభుత్వమువారు హిందూస్థానాన్ని అపకీర్తిపాలుచేసి హిందూస్థానముపై ఆ దేశీయులకు సానుభూతి లేకుండా ఉండేదానికై ఏటేటా యీ యుద్ధకాలములో కోట్లు ఖర్చు చేస్తున్నారు. [illegible] ప్రకారం ౬ కోట్లు ఖర్చు చేస్తున్నారు. [illegible] వల దమస్లాల్ అనే సింధులోని పత్రికాధిపతి ఒకడు అమెరికాలో అంగ్ల వ్యక్తులద్వారాన్ని [illegible] ఇండియాకు వచ్చినారు. [illegible] అతన్ని పట్టి పెట్టెలంతా [illegible] చేసి అన్ని వస్తువులు జప్తుచేసి తర్వాత వదలినారు. [illegible]

అమెరికాలో [illegible] [illegible] ఇంగ్లీషు [illegible] హిందూస్థాన [illegible] ఇంగ్లీషువారే [illegible] యుద్ధానికి [illegible] ప్రచారం చేస్తున్నారు. [illegible] మహాశయుడు [illegible] ౩౭౦౦౦ డాలర్లు (రూపాయిలలో [illegible]) జీతం ఇస్తున్నారు. [illegible] బెంగాలులో ముంచి [illegible] [illegible] గోపురము [illegible] బెంగాలు [illegible]

—:హైదరాబాదుసంస్థాన వార్తలు:—

సిద్దిపేటనుంచి [illegible] [illegible] [illegible] [illegible]

ఈ [illegible] గ్రామములో [illegible] [illegible] [illegible] [illegible] ఉన్నారు.

రెడ్డిహాస్టలు రజతోత్సవము

(౧ వ పేజీ తరువాయి)

రెడ్డిగారు వేదికపై ప్రదర్శించి చాలా ఖ్యాతి గాంచినారు.

రెండవదినము సాయంకాలము మరల సకాలములో సభ ప్రారంభమాయెను. నాలుగు తీర్మానము లను సభలో ప్రవేశపెట్టిరి. అవేవనగా

వరశుల్క నిరసనము

రెడ్లలో వరశుల్క దురాచారము విపరీతముగా పెరిగిపోవుచు రెడ్డి జన్మములు కలిగిన మనుములు దొరకుట కష్టమై పోవుచున్నందువలన ఈసభవారు వరశుల్కమును గర్హించుచు రెడ్డిజాతివారు దానిని పూర్తిగా నిషేధించవలెనని ఈసభవారు నిర్ణయించుచున్నారు.

రావి, నారాయణరెడ్డిగారు ప్రతిపాదకులు,
శంకరరెడ్డిగారు.
కే యశోదాదేవిగారు } ఉపపాదకులు

(౨) అంతశ్శాఖా వివాహములు

రెడ్లలోగల నానావిధములగు అంతశ్శాఖలు అన్నియు సమానములే యగుటచేతను ప్రధాన సౌకర్యములు లేని పూర్వకాలమునందు నిర్మించినట్టి యీ భేదము లేర్పడినవగుటచేతను అన్ని శాఖలలోను పరస్పర బాంధవ్యము సంతతికిని అపేక్షణీయము మరియు ఉత్తమమునై యున్నదని ఈసభవారు నిర్ణయించుచున్నారు.

ప్ర. మనవరము ప్రతాపరెడ్డిగారు.
ఉ. రాజా ప్రతాపరెడ్డిగారు,

(౩) వివాహపరిష్కారములు

రెడ్డిజాతిలో వధువుకు వరస్వరముగాను ఇతరుల కోసం వివాహవశముకు కోర్టులకెక్కి అనేక విధాల ధనద్రవ్యాన్ని వ్యయము చేసుకొనుచు తాము దుర్బలులగుటయే కాక సంఘాన్నికూడ అప్రతిష్ఠపాలు చేయుచున్నారు. కావున వివాహముల కాక్షేపమిచ్చిన లక్ష్యపెట్టదిన న్యాయ సంఘముద్వారా పరిష్కారము కావించవలెనని ఈసభవారు అభిప్రాయపడుచున్నారు.

(౧) కొండా వేంకటరంగారెడ్డిగారు
ఉ.౧. రావి నారాయణరెడ్డిగారు
౨. శ. పి. రాంచెంద్రారెడ్డి గారు.

(౪) వివాహ సంస్కరణములు

రెడ్లలో వివాహసందర్భములలో జరిగింది సంస్కరణములు చాల అవసరమని ఈసభవారు నిర్ణయించుచున్నారు.

౧ అనవసర వ్యయములను అర్థములేని ఆచారములను పూర్తిగా తొలగించవలెను.

౨. వివాహాలకు యజమానులే వచ్చి పిలిచినా వెళ్ళవలెను ఆచారము వదలుకొని అహ్వానం సంపాదించి స్వాగతించి ఆదరించవలెను,

ప్ర. ౧. శ్రీయుత పింగిలి వెంకటరామారెడ్డి దేశముఖు గారు.
ఉ. ౨. బి. రామారెడ్డిగారు.

తదనంతరం శ్రీ కోమటి రంగారెడ్డిగారు రచించిన గద్వాల సోమనాద్రియొక్క అరిగెల్ల యుద్ధ ప్రకరణము పద్యాలలో కవితామయముగా గానము చేయబడెను. ఆగానము అంతటి ధారాళ వంతటి సంతోషపెట్టెను, శ్రీ అధ్యక్షులవారు వారికి ధన్యవాదమర్పించిరి. రాత్రి ౯ గంటలకు వెంటనే సభ ముగిసెను. రాత్రి ౧౦ గంటలనుండి "ఉద్యోగ" అను ఒక్క నాటకమును విద్యార్థులు ప్రదర్శించిరి. ఇదియు అందరికిని ఉచితముగా ప్రదర్శింపబడెను. మూడవదిన వివాహదర్శనాలు [illegible] ప్రకటింపబడును.

ఆంధ్ర సారస్వత మహాసభ

౨౩-౧-౧౯౪౫ సికింద్రాబాదు

"ఆంధ్రమ్మడరా"

[illegible]
[illegible]
[illegible]
[illegible]
ఆంధ్రుడా?
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

[illegible]

గజేంద్ర మోక్షం

శ్రీ॥ భరణికోట శ్రీనివాసులుగారు

ఇదేదో భాగవత కథ ప్రారంభించినానని అనుకోకండి. ఇది ప్రత్యక్షంగా జరుగుతున్న విషయం. దేశంలో నేడు యెటుచూచినా "గోవను, గడ్డి" అనే మాటలే వినపడ్తాయున్నావి. యీకాల కాలం! కొన్నాళ్ళ క్రితం యెవరికైనా గడ్డి వుండటం చూచామా, యెంతో అసహ్యంగా కనపడ్తాయుండేది, అంతవరకెందుకు. అవి నా చిన్నతనం రోజులు. ప్రతి సంవత్సరం గడ్డి నాకు వార్షికం. క్లాసులో అప్పుడప్పుడు ఉపాధ్యాయుల దృష్టి నామీద పడిందా, వంతలో వళువు బెదిరినట్లుగా గప్పున ఒక్కగంతువేసి. నావైపు పురిమిచూస్తూ "గెటౌట్" అని క్లాసునుండి పారదోలుతూ యుండేది. దర్శ వ్యాధియున్న వాండ్లని క్లాసులో కూర్చోనివ్వకూడదని శాసన ముండటం, అందుకే అంటి అధార్దిగా నన్ను పారదోలుతూ వుండేది అనుకుంటా! నయం. పూర్తిగా వుండ నివ్వవద్దంటు చచ్చేవాణ్ణి. యిప్పుడో! యెటుచూచినా గడ్డిమయం. స్కూలుపిల్లలకి, సంఘశక్తి న్యాయవాదులకి, వంటేండ్లకి, ఆఫీసర్లకి, వ్యాపారులకి రైతులకి, చివరకి డాక్టర్లకి వైద్యులకి కూడా అంటుకొని దాని తమాషా చూపెట్టా యున్నది. క్లిష్ట పరిస్థితులలో చిక్కుకున్న ఈ కాలంలో ప్రజలు అన్ని విధాల యిబ్బందులు పడుతున్నారు. అందుకే కాబోలు దయామయుడగు పరమేశ్వరుడు మనకు ఈ సుఖాన్ని ప్రసాదించాడు. యిదేమి సుఖం అంటారేమో? చెప్తాను. సావధానంగా వినండి. పూర్వం ఒక మహాకవి అనుభవించి చెప్పిన ఒక చక్కని పద్యం జ్ఞాపకానికొస్తుంది.

ఘాటముగా గోష్ఠగలిగి వేసే ఉన్నంతే
తేటి వేవేంద్ర పదవి. గడ్డి సుమటీ!

యెంత చక్కగా చెప్పాడో చూచారా! ఆలోచిస్తే యిందులో కొంత నిజం లేకపోలేదు. మొన్న నా గోయూ. కళ్ళు మూసుకొని మహదానందం అనుభవిస్తున్నట్లు పెట్టాడు. ఒక మొన్నామొన్న నా ప్రయాణ సందర్భంలో ఒక రైల్వే స్టేషన్ టిక్కెంగుమాస్తా వద్దకి వెళ్లి కిటికీలోంచి తొంగిచూస్తూ "టికట్టు యిస్తారా, సార్" అన్నాను. టిక్కెంగుస్లక్కు గట్టిగా తన వేళ్ళను నలుపుతూ "వుండవయ్యా, చూడరంటే యేం చేస్తున్నానో" అని అంటూ అయిదు నిమిషాలు కళ్ళు మూసుకొని అపరిమిత సంతోషం అనుభవిస్తున్నట్లు కనబడ్డాడు. యిక గ్రీలు లోకి అతి కష్టంగా జనంలోంచి తోసుకుంటూ దూరాను. పెద్దవ ప్రయాణంపార్టీలు తోశాయి అనిపిస్తుంది. ఈ నారి జీవితాన్ని యిస్తూడు (భీమా) చేయించి మరీ యెక్కాలనిపించింది. దశ్చానిండా కూర్చున్న వాండ్లలో యే కొద్దిమందికో తప్ప అందరికీ గడ్డిదాసే. యెటు చూచినా దీని ముచ్చట్లే.

అన్నట్లు అసలు విషయం చెప్పటం మరిచాను. మొన్న మొన్ననే ఈ గోపుల దావల చూడలేక భూపతిరెడ్డిగారు యెవ్వైన చిట్కాలు తెల్పవెయ్యమని మన వైద్యులను ప్రార్థించారు. దేశీయ వైద్యులంతా తమతమ చిట్కాలను గోలకొండ ద్వారా తెలుపుతున్నారు. సంతోషం. కాని యింకొక తమాషా. బాధలు కొట్టడానికి యిదే సమయమని, తమవద్ద మేడి కాయలంత గోలీలున్నాయని, ఒక్క గోలీకి నాలుగు అణాలని, ఒక పూట పథ్యమని, గంటలో గుణమని కావలిస్తే పంపుతానని కొందరు వైద్యులు వలలు అల్లివేసినారు. మన వైద్యులు చివరకి ఈలాగ తయ్యారైనారు. యిదేగాదు. సాధారణంగా ముఖాముఖిగా యేదైనా చిట్కా అడిగామో, గబగబ ఒక దిక్కుయిన ఓషధీ సేకరము చెప్పడం మొదలుపెట్టారు. ఆదివారం అమావాస్యనాడు పిందిన అడవి పులిపాలు ఒక కుటం, తుంగేలు కొమ్ము రెండు తులాలు, యెర్రిదిమం తెల్ల రెండు చదురపు అణుగులు—యివన్ని మర్దించి సేవించండి. ధారాళ గుణమిస్తుంది! అంటారు. యిది వెయ్యటంలు సంధవం దప్పుకుంటూ దబ్బుయిచ్చి వెళ్ళే మావద్ద కొనుక్కుంటారు అనే అభిప్రాయం వీళ్ళది. దబ్బుగల వాళ్ళకు సరేసరి. పేదవాండ్లకు పుపదారాలు ఈ విధంగా జరుగుతూ వుంటాయి.

శ్రీ భూపతి రెడ్డిగారు వైద్యుల సలహా అడగడం అందరికి మేలుకొలుపు. యింతకూ నేను అనడం యేమిటంటే మన దేశంలో వైద్యులు దొడ్డిగా సంఘసాను భూతి, దయాదాక్షిణ్యాలు, వదిలినారు. తమ వృత్తిని దబ్బు సంపాదించే సాధనంగా చేసుకున్నారు. ప్రస్తుతం ఈ గడ్డి, దురద, సర్వసామాన్యంగా అందరికి రావడానికి యేం కారణమై వుంటుంది? యేదైన ఆహారలోపమా? లేక యితరమైన కారణమా? అని యెవరు కనిపెట్టకుండా, హైరాణ చిట్కాలు తెల్పి నాలుగు కాసులులాగ చూడడంవల్ల లాభంలేదు. మన ఆయుర్వేద వైద్యులంతా తమ అమూల్యమైన విజ్ఞానాన్నుపయోగించి పరిశోధనజరిపి ఈ వ్యాధి నివారణోపాయాన్ని పారదోలే మార్గాలని కనిపెట్టి పత్రికలద్వారా తెలిపి పుణ్యం కట్టుకోవాలి. అప్పుడే వైద్యులం అనుకుంటే అందం.

Printed and Published by Ramakrishna Reddy at Golkonda Press, Editor, ఆ Praathpa Reddy, BA. B. L.